జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 20 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 7



## పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు
# వంశీని అభినందించిన కలెక్టర్



2లో...

## విద్యార్థులు చదువుతోపాటు
# క్రీడల్లో రాణించాలి

క్రీడలు శరీరానికి మానసిక ఉల్లాసానిస్తాయి

భద్రాచలం శాసనసభ్యులు వెంకటరావు

క్రీడలను ప్రారంభించిన ఐటీడీఏ పీవో బి. రాహుల్



**పాల్వంచ, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి**

చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని భద్రాచలం శాసనసభ్యులు వెంకటరావు విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు. శనివారం పాల్వంచ మండల పరిధి కిన్నెరసాని క్రీడా మైదానంలో భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని జోనల్ స్థాయి క్రీడా పోటీలకు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తో హాజరై ఆటలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జోనల్ క్రీడల్లో ప్రతిభ చాటిన ఆయా పాఠశాలల బాల బాలికలకు ప్రోత్సాహకాలు ఇస్తామని ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ప్రకటించిడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తపరిచారు. క్రీడలు శారీరక దారుఢ్యానికి, మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యతోపాటు, క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు పై చదువులకు సీట్లు వచ్చే అవకాశాలు ఉంటాయని, ప్రతి విద్యార్థి క్రీడలతో పాటు చదువులో రాణించాలని అన్నారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారని, ఎటువంటి చిన్న ప్రమాదాలు

మిగతా 2లో...

## పాములు పడుతూ..
# ప్రాణాలు కాపాడుతూ..

మొక్కలతోనే మానవ మనుగడ ఈబాబాయ్ అబ్బాయిలు...

పట్టిన పాములు డబ్బాల్లో బంధించి దూరంగా ప్రాణాలతోనే బయటకు వదులుతూ....

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలువురి అభినందనలు....



4లో..

# శభాష్... తహసీల్దార్

ప్రాణాంతక రహదారి గుంతలకు మరమ్మతులు



**భద్రాచలం, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి )**

గుంతలమయంగా ఉన్న ప్రమాదకర రహదారికి స్వయంగా మరమ్మతులు చేపించి పలువురి నుంచి ప్రశంసలు అందున్నారు దుమ్ముగూడెం మండల తహసీల్దార్ మామిడి అశోక్. వివరాలు ఇలా ఉన్నాయి . దక్షిణ భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రంగా పిలవబడే పర్ణశాల రామాలయానికి వెళ్ళే ప్రధాన

మిగతా 2లో...

ఆటో డ్రైవర్ల పొట్ట కొడుతున్న మహిళల ఉచిత బస్సు ప్రయాణం

ప్రయాణికుల కోసం వేచి చూసి అలసిపోతున్నాం

ఆటో డ్రైవర్లకు ఫించన్ అమలు చేయాలి

రోడ్డున పడ్డ లక్షలాది కుటుంబాలు

## మా బతుకులు...
# ఆగమాగం

3లో..



# పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు వంశీని అభినందించిన కలెక్టర్

*భద్రాచలం, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి*

సిటీ స్టైల్ జిమ్ కు చెందిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడిని కలెక్టర్ జితేష్ పాటిల్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మోడెం వంశీ నిరుపేద గిరిజన క్రీడాకారుడు మారుమూల గిరిజన ప్రాంతం నుంచి, వెళ్లి ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకాలు సాధించి, భారతదేశంకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావడం గర్వకారణమన్నారు. జామాయిల్ నర్సరీలో దినసరి కూలీగా వెళ్తున్న వంశీ లోని ప్రతిభను గుర్తించి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడుగా తీర్చిదిద్దడంతోపాటు రెండు అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేందుకు గాను, రాను పోను అయ్యే రవాణా ఖర్చులకు, సమకూర్చిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ జిల్లాలోని మిగతా క్రీడా సంబంధిత అసోసియేషన్లు మరియు క్రీడా సంఘాలు యువకులలో క్రీడా ప్రతిభను గుర్తించి శిక్షణ ఇప్పించి ముందుకు సాగే విధంగా ఉండాలని సూచించారు. వంశీని అభినందించిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ మహంతి వెంకట కృష్ణాలు ఉన్నారు.

# నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై ఉద్యమిస్తాం

**నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తామని ఉన్నతి విద్యా మండలి చైర్మన్ ప్రకటించడం తగదు**

**రాజ్యాంగ స్ఫూర్తికి అంత్యంత ప్రమాదకరం మోడీ**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ**



*జూలూరుపాడు, అక్టోబర్ 19,ప్రజా జ్యోతి*

జాతీయ నూతన విద్యా విధానం రద్దుకై విద్యార్థులు ఉద్యమించాలని, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ అన్నారు. మాట్లాడుతూ నేడు దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. యూనివర్శిటిలను మూడు, నాలుగు. రకాలుగా విభజన చేసి విద్యను కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షలైజేషన్, కాషాయికరణ చేస్తుందని ఆయన అన్నారు. ఈ విధానాలు ప్రభుత్వం విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని అయన ఆరోపించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్శిటీలలో నియమాకాలు చేస్తుందని అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా ఎలా నూతన విద్యావిధానం అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. నూతన విద్యావిధానం, విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం, ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివర్శిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని ఆయన కోరారు. నూతన జాతీయ విద్యా విధానంలో ఎక్కడ కూడా ఉచిత విద్య అనే పదాన్ని కూడా పొందుపరచకుండా నూతన జాతీయ విద్యా విధానంలో పేదవారికి ఉచిత విద్యా లేనట్టేనని అయన పేర్కొన్నారు. పాఠ్యపుస్తకాలలో ప్రజాస్వామ్యం, సెక్యులర్ పదాలను, డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించి దాని స్థానంలో బ్రిటిష్ ముస్కర్లకు తొత్తగా వ్యవహరించిన ఆర్ఎస్ఎస్, హెడ్వార్గ్, వీర సావర్కర్ మొదలగు వారి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దేశ చరిత్రను, తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలను వక్రీకరించడంలో బిజెపి ముందుందని అన్నారు. విభిన్న జాతులు కలిగిన వారు భారతదేశంలో ఉన్నారని, భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న దేశంలో ఒక కులాన్ని ఒక మతాన్ని ప్రోత్సహించే బిజెపి భారతదేశ చరిత్రను వక్రీకరిస్తున్నది అయన అన్నారు. తక్షణమే జాతీయ నూతన విద్యా విధానాన్ని ఉపసహరించుకోవాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వంశీ హెచ్చరించారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి







(మొదటి పేజీ తరువాయి...)

కూడా జరగకుండా జాగ్రత్త వహిస్తూ క్రీడలు పూర్తి చేసినందుకు అందరిని అభినందించారు. ఉత్తమ క్రీడాకారులకు ప్రభుత్వం గుర్తింపునిచ్చి నగదు రూపంలో ప్రోత్సాహాలు ఇస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటు చేయడం మారుమూల ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఉందని అన్నారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ..మానసిక ఒత్తిడిని తగ్గించాలంటే ఆటలు ముఖ్యమని, విద్యార్థుల సర్వముఖ అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, పిడి, పిఈటిలు కోచ్ లు విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసే విధంగా కృషి చేయాలని అన్నారు. ఇష్టమైన క్రీడపై దృష్టి సారించి అందులో నైపుణ్యత పొంది గిరిజన విద్యాసంస్థల్లో బాలబాలికల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ప్రతి ఆదివారం ఇకనుంచి వినూత్న కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రతి డివిజన్ స్థాయి క్రీడలలో ప్రతిభ చూపిన విద్యార్థులను జోనల్ స్థాయి గిరిజన క్రీడోత్సవాలలో ఎంపిక చేసామని, భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని అన్ని ఆశ్రమ పాఠశాల నుంచి 8 క్రీడాంశాలలో 800 మంది పాల్గొనగా 240 మంది రాష్ట్రస్థాయి ఆటలు పోటీలకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. వచ్చే నెలలో జరిగే స్టేట్ లెవెల్ క్రీడలలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని అన్ని ఈవెంట్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఒలంపిక్ క్రీడలలో పాల్గొనే విధంగా అర్హత సాధించి మీ తల్లిదండ్రులకు, టీచర్లకు, ఐటీడీఏకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మంచి పేరు తేవాలని ఆయన అన్నారు. అనంతరం డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ మాట్లాడుతూ.. ఈ ఆటలు పోటీలు నిర్వహించడానికి ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్ కృషి ఎంతో ఉందని ఆమె కొనియాడారు. ఈ క్రీడా పోటీల ఎంపికల్లో పాల్గొంటున్న వ్యాయామ ఉపాధ్యాయులు ఎటువంటి పక్షపాతం లేకుండా క్రీడా నైపుణ్యం కలిగిన బాలబాలికలను ఎంపిక చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి, ఏసీఎంఓ రమణయ్య, ఏటీడీవోలు జహీరుద్దీన్, అశోక్ కుమార్, అనురాధ, చంద్ర మోహన్, సత్యవతి, ఎస్ ఓ గోపాలరావు, ఏ ఎస్ ఓ వెంకట నారాయణ, పాఠశాల హెచ్.ఎం.ఎల్.రామారావు, వ్యాయామ ఉపాధ్యాయులు బుగ్గ వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, నెహ్రూ, సుబ్రహ్మణ్యం, శ్రీనగేష్, వెంకన్న, మోతిలాల్, ఎస్ రామారావు, రాంబాబు, ప్రత్యూష, శిరోమణి, నాగమణి, స్థానిక పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శభాష్... తహసీల్దార్



(మొదటి పేజీ తరువాయి...)

రహదారి అయిన భద్రాచలం చర్ల మార్గం గుంతలమయంగా ఉండి ప్రయాణీకులకు నరకప్రాయంగా మారింది. భద్రాచలం నుండి పర్ణశాల వరకు సుమారు 35 కిమీ ఉండే ఈ రహదారి. భద్రాచలం పట్టణ పరిధిలోని రాజుపేట నుండి మొదలు కన్నాయిగూడెం గ్రామ శివారులోని తూరుబాక బ్రిడ్జి వరకు సుమారు 5 కిమీ మేర ఏపీ పరిధిలోకి వస్తుంది. రాష్ట్ర విభజన నాటి నుండి ఏపీ పరిధిలోకి పోయిన ఆ రహదారి మరమ్మత్తులు నేటికీ చేపట్టకపోవడంతో సుమారు 5 కి మీ రహదారి పెద్ద పెద్ద గోతులతో ప్రాణాంతక రహదారిగా మారింది... ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో పలుచోట్ల రహదారికి వెట్ మిక్సింగ్ పనులు చేపట్టి మమ అనిపించారు. అయినప్పటికీ నేటికీ పెద్ద పెద్ద గోతులు దర్శనం ఇవ్వడంతో పాటు నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా కన్నాయిగూడెం గ్రామ శివారులో గల గుంతలో పడి ఓ ద్విచక్ర వాహనదారుడు ప్రమాదానికి గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. విషయం తెలుసుకున్న దుమ్ముగూడెం మండల తహసీల్దార్ మామిడి అశోక్ కుమార్ విషయాన్ని ఏపీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఏపీ అధికారులు స్పందించకపోవడంతో ప్రమాదం జరిగిన చోట ఉన్న పెద్ద పెద్ద గుంతలను జేసీబీ సహాయంతో గ్రావెల్ మట్టి పోసి పూడ్చివేశారు.. రహదారి వెంట పలుచోట్ల ఉన్న పెద్ద పెద్ద గుంతలను సైతం పూడ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారు... పక్క రాష్ట్రం సమస్యను తన సమస్యగా భావించి రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోకుండా తగు చర్యలు తీసుకున్న తహసీల్దార్ మామిడి అశోక్ కుమార్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందించినట్లు సమాచారం... దీంతోపాటు ఏపీ పరిధిలోని రహదారి వెంట ఉన్న కన్నాయిగూడెం, సీతంపేట, చింతలగూడెం గ్రామాలకు చెందిన ప్రజలు దుమ్ముగూడెం మండల ప్రజల సైతం నిండు మనసుతో ప్రశంసిస్తున్నారు.



## ఆటో డ్రైవర్ల పొట్ట కొడుతున్న మహిళల ఉచిత బస్సు ప్రయాణం

## ప్రయాణికుల కోసం వేచి చూసి అలసిపోతున్నాం

## ఆటో డ్రైవర్లకు ఫించన్ అమలు చేయాలి

## రోడ్డున పడ్డ లక్షలాది కుటుంబాలు

# మా బతుకులు... ఆగమాగం



**చంద్రుగొండ, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి**

తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది మా సమస్యలు తీరతాయి మా బతుకులు మారతాయి అనుకున్న లక్షలాది ఆటో డ్రైవర్ల కుటుంబాల జీవితాలు ఆగమాగం అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మా నోట్లో ముద్దను లాగేసుకుందని మా కుటుంబాల్లో వెలుగులు కాస్త చీకట్లు అలుముకున్నాయని ఆటో డ్రైవర్ల ఆవేదనకు అంతులేదు. ప్రతిరోజు రెండు మూడు ట్రిప్పులన్న వేసుకునే ఆటో డ్రైవర్ల జీవితాల్లో ఒక ట్రిప్పు పడితే చాలు రా భగవంతుడా అనుకునే పరిస్థితికి వచ్చిందంటే అది కేవలం ఉచిత మహిళల బస్సు ప్రయాణమే అంటే అతిశయోక్తి కాదు. ఒక్కో నియోజకవర్గంలో లక్షలాది ఆటోలు నడుపుకుంటూ జీవనం కొనసాగించే వారికి ఆశని పాతంగా ప్రభుత్వం తీసుకున్న ఉచిత మహిళల బస్సు ప్రయాణం. అటువంటి కుటుంబాల్లో వెలుగులు నింపాలంటే ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రతి ఆటో డ్రైవర్ కు చేనేత కార్మికులకు ఇస్తున్నట్లుగా పింఛన్లు అందజేయాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు, ఇల్లు నిర్మించి ఇస్తే తప్ప తమ బతుకుల్లో మార్పు వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తమపై చల్లని చూపు చూడాలని టాక్సు రద్దు చేయాలని చిన్న చిన్న విషయాలకి పోలీసుల వేధింపులు లేకుండా చూడాలని అప్పుడే తమకు పాత రోజులు వస్తాయని ఆటో డ్రైవర్లు అనుకుంటున్నారు.

### ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి: చిరుమామిళ్ల కిరణ్

రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలి. చేనేత కార్మికులకు ఇచ్చినట్లుగా పింఛన్ అందజేయాలి. ఆటో డ్రైవర్ల అందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.



### ఉచిత చదువులు, వైద్యం అందజేయాలి: తిరుపతిరావు

రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ కుటుంబాల్లోని పిల్లలకు ఉచిత విద్య, వైద్యం అందజేయాలి. ఉచితంగా కుటుంబానికి 20 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.



## ఈ నెల 24న ఆయుర్వేద వైద్య శిబిరం



**ఇల్లందు, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి**

ఈ నెల 24న జెకె కాలనీలోని సిఈఆర్ క్లబ్ లో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ విశ్వనాధ మహర్షి పర్యవేక్షణలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఏరియా జియం జాన్ ఆనంద్ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కార్మికులు వారి కుటుంబ సభ్యులు పరిసర గ్రామ, పట్టణ ప్రజలు విశ్వనాధ మహర్షి ఆయుర్వేద స్పెషలిస్ట్ ఉచిత ఆయుర్వేద వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీరు ఎలాంటి లాభాపేక్ష లేకుండా మందులు తగుమూల్యంతో ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. షుగర్, పక్షవాతం, చర్మ, ఎయిడ్స్, సంతాన సమస్యల కోసం అన్ని రకాల క్యాన్సర్ దీర్ఘకాలిక వ్యాధులను పరీక్షిస్తారని తెలిపారు.

## హైకోర్టు తీర్పును అమలు చేయాలి

### కోయగూడెం ఓసి 2 భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి.

### కేవోసి లో భారీ ర్యాలీ, ప్రాజెక్ట్ ఆఫీస్ ముందు ధర్నా




**టేకులపల్లి, అక్టోబర్19, ప్రజాజ్యోతి**

హైకోర్టు తీర్పు అమలు చేసి కోయగూడెం ఓసి 2 భూనిర్వాసితులకు భూమికి బదులు భూమి, నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు, శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, భూనిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో నిర్వాసితులు కోయగూడెం ఓసి లో భారీ ర్యాలీ నిర్వహించి,కేఓసీ ప్రాజెక్టు అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,భూనిర్వాసితుల పీఓకు వినతి పత్రం అందజేశారు, ఈసందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ హైకోర్టు తీర్పు అమలు జరిపి కోయగూడెం ఓసి 2 ఫిట్ 1,2,3 లలో సాగు భూములు కోల్పోయిన గిరిజన నిర్వాసితుల భూమి నష్టపరిహారం,సాగుభూమి, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయకుండా జరిపిన భూసేకరణ వల్ల వందలాది మంది గిరిజనులు నష్టపోయారని ఆరోపించారు.గత పదహారు సంవత్సరాలుగా చేస్తున్న న్యాయపోరాటంలో కిష్టారం, లచ్చగూడెం,కోయగూడెం, దంతెలతండ,కొత్తతండ, జేత్యతండ గిరిజన నిర్వాసితులే గెలిచారని, వెంటనే నష్టపరిహారం, పునరావాసం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రెవెన్యూ,సింగరేణి అధికారులు సమస్య పరిష్కారం చేయకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు,ఈకార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఈసం నరసింహారావు,కడుదుల వీరన్న,పూనెంస్వామి,పూనెం చంద్రశేఖర్, దొడ్డకోటేశ్వరరావు, సమ్మయ్య, చుక్కమ్మ,బోడ క్రిష్ణ,బానోత్ రామా,కోరం సుభాష్‌చంద్రబోస్ పాల్గొన్నారు.

## టియంఆర్పిఎస్ యువసేన జిల్లా అధ్యక్షునిగా తాళ్ల శివ



**ఇల్లందు, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి:**

టియంఆర్పిఎస్ యువసేన జిల్లా అధ్యక్షునిగా తాళ్ల శివను నియమించడం జరిగిందని టియంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు, దళిత రత్న మేకల శ్యామ్ మాదిగ పేర్కొన్నారు. శనివారం స్థానిక విలేకరులతో. మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ ఎమ్మార్పిఎస్ సంఘంలో చాలా కీలకంగా పనిచేస్తూ, ఎస్సి వర్గీకరణ ఉద్యమంలో అనునిత్యం సహకరిస్తూ, తెలంగాణ ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు ఆధ్వర్యంలో, తెలంగాణ ఎమ్మార్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ మాదిగ, తన నాయకత్వంలో తాళ్ల శివ మాదిగ ఎంతో కాలం పని చేసినట్టు పేర్కొన్నారు. తాళ్ల శివ మాదిగ సంఘంలో చాలా కీలకంగా పనిచేస్తూ సంఘ అభివృద్ధి కోసం, వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ అమలు చేసే వరకు, నిరంతర పోరు కొనసాగించేందుకు నియమించడం జరిగిందన్నారు.

## వీవోఏల ఆధ్వర్యంలో బతుకమ్మ చీరెలు పంపిణీ



**బూర్గంపహాడ్, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి**

వీవోఏల ఆధ్వర్యంలో మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో శుక్రవారం మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ సమయంలో అందించాల్సిన చీరెలను సమయాభావం కారణంగా గ్రామదీపికల ద్వారా గ్రామాల్లో మహిళలకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పురుషోత్తం, వీవోఏలు ఎస్కే.కమాల్బీ, బానావత్ గౌతమి, మహిళా కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి భూక్యా సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## రామవరంలో గ్యార్వి ఉత్సవం

### పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

**కొత్తగూడెం, అక్టోబర్19, ప్రజాజ్యోతి**

కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరంలో నయీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్వి షరీఫ్ ముభారక్ ఉత్సవాల్లో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, నయీమ్ ఖురేషి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యార్వి షరీఫ్ పండుగను ముస్లింలు హిందువులు మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకుంటారని అన్నారు. ఎంతో పవిత్రంగా కొలిచే గ్యార్వి షరీఫ్ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఐక్యమత్యంగా శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. భారతదేశంలో అన్ని కులాలకు అన్ని మతాలకు చోటు ఉందని అందరం కలిసి ఐకమత్యంగా అన్ని పండుగలను సంతోషాలతో వేడుక జరుపుకుందామని అన్నారు. ఈ భూమి మీద ఎవరు శాశ్వతం కాదని ఎవరి నమ్మకం వారిదని అందరి దేవుళ్ళను గౌరవించాలని ఈ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, కౌన్సిలర్ లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, సిపిఐ నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్ మైనారిటీ నాయకులు జానీ భాయ్, కాంగ్రెస్ నాయకులు హరి సింగ్, బొబ్బల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## వాహనాల నిర్వాహణకు టెండర్ల ఆహ్వానం



**ఇల్లందు, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి:**
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జెకె ఓసి, ఏరియా హాస్పిటల్ నందు అద్దె వాహన నిర్వహణకు 1 నాన్ ఎసి జీప్, 1 అంబులెన్స్ కోరకు టెండర్లు ఆహ్వానించడం జరుగుతుందని ఏరియా జియం జాన్ ఆనంద్ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ టెండర్ల దరఖాస్తులను ఈ నెల 21వ తేదీ ఉదయం 10 గంటల నుండి జారీ చేయబడుతాయన్నార. దరఖాస్తుల నవంబర్ 11 మధ్యాహ్నం 12 గంటల వరకు స్వీకరించబడతాయని తెలిపారు. అదేవిధంగా టెండర్ దరఖాస్తు ఫీజు రూ. 590 లను జియం కార్యాలయంలోని ఫైనాన్స్ విభాగం నందు చెల్లించి దరఖాస్తు ఫారంను పొందగలరని సూచించారు. టెండర్ దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మెరిట్ స్కాలర్ షిప్పుల వితరణ



**బూర్గంపాడు, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి**
బూర్గం పహాడ్ మండల పరిధిలోని సారపాక ఐటిసి అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా సారపాక వారు తమ కంపెనీలో పని చేస్తున్న సర్వీస్ ప్రొవైడర్ ఉద్యోగుల పిల్లలకు ఏప్రిల్ 2023, 2024లో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో చూపిన ప్రతిభ ఆధారంగా స్కాలర్ షిప్పు అందజేశారు. ఈ కార్యక్రమానికి యూనిట్ హెడ్ శైలేంద్రసింగ్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ డివిఎం నాయుడు, సెక్రెటరీ ఏ సాయి రాంలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రెసిడెంట్ డివిఎం నాయుడు మాట్లాడుతూ ఈ స్కాలర్ షిప్ల యొక్క విధి విధానాలను, ఎంపిక ప్రక్రియ గురించివివరించారు. ఈ స్కాలర్ షిప్ మూల ధనానికి విరాళాల రూపంలో సహకరించిన దాతలయిన మహిళా సమితి వారికి, ఉన్నత స్థానాలలో రిటైర్ అయిన మేనేజర్లకి, గుత్తేదారులకు కృతజ్ఞతలు తెలిపారు. మూల ధనం బ్యాంకులో ఫిక్స్డ్ చేయగా, ప్రతి సంవత్సరం వచ్చే వడ్డీతో ఈ స్కాలర్ షిప్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో క్లబ్ పూర్వ ప్రెసిడెంట్ జే కే దాస్, శ్యాం కిరణ్, డేవిడ్ ఆలివర్, రంజిత్, చాంద్ బాషా, చెంగల్రావు, మహిళా సమితి సెక్రటరీ ఆల్కా, శ్రీలత, గిరిజ, గుత్తేదారులు పాకాల దుర్గాప్రసాద్, యూవి రావు, బసప్ప రమేష్, యోసోబు, రోటరాక్ట్ క్లబ్ సభ్యులు రామకృష్ణ, ఉమా మహేశ్వరి, చైతన్య తదితరులు పాల్గొన్నారు

# పాములు పడుతూ.. ప్రాణాలు కాపాడుతూ..

**మొక్కలతోనే మానవ మనుగడ ఈబాబాయ్ అబ్బాయిలు...**

**పట్టిన పాములు డబ్బాల్లో బంధించి దూరంగా ప్రాణాలతోనే బయటకు వదులుతూ....**

**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలువురి అభినందనలు....**








**బూర్గంపాడు, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి:**
పాములను చూస్తే ఎవరైనా భయపడిపోవాల్సింది. కొందరు భయంతో వణికిపోతారు మరి కొందరు అక్కడి నుంచి పారిపోతారు. వ్యవసాయ పొలం పనులకు వెళ్లిన కూలీలు రైతులకు ఎక్కువగా పాముల భయ మంటుంది బూర్గం వహాడ్ మండలంలో మాత్రం వాటిని పట్టుకుని అటు ప్రజలకు ఏ హాని కలగకుండా పాములను చంపకుండా డబ్బాలలో బంధించి బయటకు దూరంగా అడవిలో వదులుతుంటారు ఈ బాబాయ్ అబ్బాయిపామును పడుతున్న అబ్దుల్ ఘని లాభాపేక్షలేని సహకారం.. అబ్బాయి షౌకత్ అలీ దివర్షాకాలంలో వరదలకు ఇళ్లలోకి ప్రభుత్వ కార్యాలయాల్లోకి కూడా పాములు చేరుతుంటాయి. కొన్ని సందర్భాలలో వాటిని గమనించక పాముకాటుకు గురైన వారు కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో బూర్గం పహాడ్ మండల వాసులకు పాములు కనిపిస్తే వెంటనే స్థానిక పాముల సాహెబ్ లకు సమాచారం అందిస్తుంటారు. ఇళ్లలోకి పాములు చేరిన ప్రభుత్వ కార్యాలయాలల్లో పాఠశాలల్లో పాములు కనిపించిన వెంటనే పాముల సాహెబ్ కు సమాచారమిస్తే చాలు క్షణాలలో వారు అక్కడికి చేరుకుని ఎవరికి ఏ హాని కలగకుండా పాములను పట్టుకొని డబ్బాలలో బంధించి అటవీప్రాంతంలో వదులుతారు గత ఎనిమిది దశాబ్దాలుగా పాముల సాహెబ్స్ వారి వారసులు ఇలానే పాములు పట్టి ప్రజల ప్రాణాలను కాపాడు తున్నారు. పాము కాటుకు గురైన వారికి కూడా వీరి కుటుంబం చికిత్సలు అందిస్తుంది.

ఇలా వీరి కుటుంబం నాలుగు తరాలూగా అటు ప్రజలను పాము లను కూడా కాపాడుతున్నారుచారిత్రక నేపథ్యం.. బూర్గం పహాడ్ గ్రామానికి చెందిన అబ్దుల్ గని ముత్తాత మహ్మద్ హుస్సిన్ అలీ కాలం నుంచి పాములు పట్టి ప్రజలను కాపాడుతున్నారు. ఆయన బూర్గం పహాడ్ లో పెద్ద రైతు వ్యవసాయం వృత్తిగా పాములు పట్టడం ప్రవృత్తిగా ఆయన మార్చుకున్నారు. పాము కాటుకు గురైతే ఆయనే వైద్యం చేసి నయం చేసేవాడు. ఆయనతో పాటుగా వారి కుటుంబసభ్యులకు కూడా ఇది వారసత్వంగా వస్తూ ఉంది. ఆయన కుమారులు మహబూబ్ ఆలీ సులేమాన్లు కూడా పాములు పట్టడం నేర్పు కున్నారు. తండ్రి వారసత్వంగా పాముకాటుకు చికిత్స కూడా చేసే వారు. పూర్వం అన్నత్రులలో పాము కాటుకు సరైన వైద్యం అందని రోజులు బూర్గం పహాడ్ తాలూకాలో వీరి వైద్యానికి మంచి గుర్తింపు ఉండేది. వీరి తరువాత సులేమాన్ కుమారుడు హుస్సేన్ అలీ, మహబూబ్ అలీ కుమారుడు. అబ్దుల్ మనీ పాములు పట్టే బాధ్యతలు తీసుకు న్నారు. ప్రస్తుతం వయసు రీత్యా హుస్సిన్ అలీ వృ ద్ధుడు కావటంతో ఆయన కుమారుడు షౌకత్ అలీ పాములు పట్టే బాధ్యత తీసుకున్నారు. ప్రస్తుతం బూర్గం పహాడ్ మండలంలో పాములు కనిపించిన సమాచారం వస్తే అబ్దుల్ ఘని షౌకత్ ఆలీలలో ఎవరో ఒకరు వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి పామును పట్టి ఎవరికీ ఏ హాని కలగకుండా వాటిని అటవీప్రాంతంలో వదిలేసి వస్తుంటారు వారు ఏమీ ఆశించకుండా నిస్వార్థంగా ప్రజల భయాందోళనలు పాగొట్టేం దుకు చేస్తుంటారు. పాములను ఎవరు చంపవద్దని. పాము కనిపిస్తే తమకు సమాచారమివ్వాలని వారు కోరుతుంటారు. జీవ వైవిధ్యంలో భాగంగా భూమిపై పాములు కూడా జీవించాలని వారు సూచిస్తుంటారు. పాములకు ఏదైనా నొప్పి కలిగిస్తేనే అని కాటు వేస్తాయని, లేకుంటే వాటి దారిన అవి వెళ్లిపోతాయని పాముల సాహెబ్స్ చెబుతుంటారుబూర్గం పహాడ్ మండలంలో ఎక్కువగా గోదావరి వరదలు వస్తుంటాయి. వరదల సమయంలో మండలంలోని పలుగ్రామాలలో ఇళ్లు నీటమునుగు తాయి. ఈ సమయంలో పాములు ఇళ్లలోకి వచ్చి చేరుతుంటాయి. అర్ధరాత్రి అపరాత్రులలో కూడా పాము కనిపించిన సమాచారమిస్తే చాలు పాముల సాహెబ్ ఎన్ని ఇబ్బందులున్న ప్రాంతానికి వచ్చి పాములను పట్టుకుంటారు. ఇళ్లలో చేరిన పాములను పట్టుకోవటం చాలా కష్టం. అవి ఇళ్ల పైకప్పుల లోకి, కన్నాలలోకి, ట్రంకు పెట్టెలలోకి, ఇతర సామాగ్రి లోకి చేరుతుంటాయి. వాటిని గుర్తించి చాకచక్యంగా పట్టుకోవటానికి చాలా సమయం తీసు కుంటుంది. ఒక్కొక్క సారి నాలుగైదు గంటల సమయం కూడా పడుతుంది ఎంత ఇబ్బందికలిగిన వారు మాత్రం పామును పట్టుకోకుండా వెళ్లిన ఘటనలు లేవనే చెప్పాలి. ఎలాంటి డబ్బులు ఆశించకుండా సామాజిక బాధ్యతగా పాములను పట్టుకుని ప్రజల ప్రాణాలను, అదేసమయంలో పాముల ప్రాణాలను కూడా వారు కాపాడుతున్నారు. ఇటీవల కాలంలో వరదల సమయంలో పలు ప్రభుత్వ కార్యాలయాల లో చేరిన పాములను పలు గ్రామాల్లో ఇళ్లలో చేరిన పాములను ఈ బాబాయ్ అబ్బాయిలు చాకచక్యంగా పట్టుకొని వాటిని దూరంగా అడవిలో వదిలేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి . ఇటీవల ప్రభుత్వ కార్యాలయంలో గదిలో బీరువా చాటున ఉన్న ఓ పెద్ద పామును చూసి ఉద్యోగులు భయంతో వణుకుతూ అబ్దుల్ గని కి సమాచారం ఇవ్వడంతో ఆ పామును చాకచక్యంగా పట్టుకొని దాని డబ్బాల్లో బంధించి దూరంగా అడవిలో వదిలేశారు ఆ సమయంలో ఉద్యోగులు వీడియోలలో చిత్రీకరించారు ఆ సందర్భంలో ఆయనకు ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేశారు అబ్దుల్ గని, షౌకత్ అలీ లు వృత్తి రీత్యా వేర్వేరు వ్యాపకాలలో ఉన్నప్పటికీ పాము లు పట్టి ప్రజల ప్రాణాలను కాపాడటం మాత్రం ఒక బాధ్యతగా భావిస్తూ ఉంటారు అందుకే వీరంటే ప్రతి ఒక్కరికి గౌరవంతో కూడిన అభిమానం ఉంటుంది వీరి మాటల్లో పామును ఎక్కడ ఉన్నా సరే దాన్ని ప్రాణంతో పట్టుకొని ఎవరికి వి హాని కలగకుండా చూస్తామని ఒకవేళ పాముకాటుకు గురైతే మందును కూడా అందిస్తామని ఈ బాబాయి అబ్బాయిలు చెబుతున్నారు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ బాబాయ్ అబ్బాయిలు ఎక్కడికైనా రావడానికి సిద్ధంగా ఉన్నారు వీరి ఫోన్ నెంబర్లు **9542570616, 7799800359.**

## బీఆర్ఎస్ పార్టీ జిల్లా సమావేశంలో పాల్గొన్న జిల్లా అధికార ప్రతినిధి లాకావత్ గిరిబాబు

**భద్రాచలం, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో పాల్గొని అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ గారిని మర్యాదపూర్వక కలసిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మాజీ మండల అధ్యక్షులు చావా వెంకటరామారావు, మాజీ జడ్పిటిసి భూక్యా కళావతి, సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, జూలూరుపాడు మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి, బలరాం నాయక్ లను సత్కరించిన కొత్వాల





*పాల్వంచ, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి*

దిశ సమావేశానికి పాల్వంచకు విచ్చేసిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావ్ లను డీసీఎంఎస్ చైర్మన్ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన దిశ సమీక్ష సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన వీరికి కొత్వాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం పలికి వారిని శాలువా బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, గిద్ద పరంజ్యోతి, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు ఎస్ఏ జలీల్, శనగా రామచందర్, ఎర్రం శెట్టి మధుసూదన్ రావు, ఉండేటి శాంతి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించిన డీఎస్పీ అబ్దుల్ రెహమాన్



*జూలూరుపాడు, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పోలీస్ స్టేషన్ను కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ శనివారం తనిఖీ చేశారు వార్షిక తనిఖీల్లో భాగంగా డి.ఎస్.పి జూలూరుపాడు పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు సిబ్బందికి పలు సూచనలు చేశారు విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో సత్ప్రవర్తన కలిగి ఉండాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని పలు సూచనలు చేశారు సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు ఒకవేళ సిబ్బందికి ఆరోగ్య సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగేలా బోధన ఉండాలి

### జి ఈ సీఓ అన్నామణి



*చంద్రుగొండ, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి:*

విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగేలాగా బోధన చేయాలని లింగ సమానత్వ జిల్లా కోఆర్డినేటర్ అన్నామణి సూచించారు. శనివారం చంద్రుగొండ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆమె మాట్లాడారు. విద్యార్థులకు తరచుగా పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రస్తుత సాంకేతికతను ఉపయోగించుకుంటూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసే విధంగా బోధన చేయాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో వేరువేరుగా సమావేశం నిర్వహించి వారి నుండి సలహాలు ,సూచనలు సేకరించారు . అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కవిత పాల్గొన్నారు.

## శీతాయిగూడెంలో వైద్య శిబిరం

*చంద్రుగొండ, అక్టోబర్ 19, ప్రజా జ్యోతి:*

చంద్రుగొండ మండలం సీతాయిగూడెంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో నిర్వహించారు. రోగులను పరీక్షించి ఉచిత మందులు అందజేసి తగు సూచనలు చేశారు. డెంగ్యూ మలేరియా వ్యాధులు రాకుండా దోమ తెరలు వాడాలని తెలిపారు. గ్రామంలో వైద్య సిబ్బందితో కలిసి ఇళ్లలో నిల్వ ఉన్న నీటిని గుర్తించి వాటిని తొలగించి నీటి నిల్వల ద్వారా పెరిగి ప్రాణాంతక వ్యాధులైన డెంగ్యూ మలేరియా దోమలు వృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ఉచిత పరీక్షలు చేసి సాధారణ కానుకలు చేస్తారని ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమం, గురువారం అమ్మకోసం ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు రొమ్ము క్యాన్సర్ గర్భాశయ ముఖద్వారం క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రతి బుధవారం శనివారం గ్రామాలలో పిల్లలకు గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరు వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి హారిక ,ఆరోగ్య కార్యకర్తలు నాగజ్యోతి, భవాని, ఆశాలు నారాయణమ్మ, పద్మ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.





## నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలి - డీఎస్పీ



*గుండాల, అక్టోబర్ 19, ప్రజా జ్యోతి*

నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలి ఇల్లేందు డిఎస్పి చంద్రబాబు అన్నారు శనివారం గుండాల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్లో రికార్డును పరిశీలించారు నేరాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి ఎస్ఐసిఐ లకు సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు సిబ్బందిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకొని ప్రతి నెల మెడికల్ చెక్ అప్ చేయించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సిఐ రవీందర్ ఎస్సై రాజమౌళి పాల్గొన్నారు.

## రెజీనా స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### –ఎంఈఓ కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు



*పాల్వంచ, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి:*

పాల్వంచలోని రెజీనా స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. రెజీనా స్కూల్ లో హిందూ మతానికి చెందిన విద్యార్థులపై స్కూల్ ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్న తీరు పై చర్యలు తీసుకోవాలంటూ శనివారం పాల్వంచ ఎంఈఓ కు బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ..పాల్వంచ పట్టణంలోని రెజీనా స్కూల్ లో చదువుకుంటున్న విద్యార్థులు ముఖ్యంగా హిందూ మతానికి చెందిన విద్యార్థులు వారి సాంప్రదాయం ప్రకారం వారు నమ్ముకున్న దైవానికి ప్రతి రోజు ఉదయం స్నానం చేసిన అనంతరం నుదుటిన కుంకుమ లేక విభూది పెట్టుకునే సాంప్రదాయం ఉందన్నారు. కానీ రెజీనా స్కూల్ లో చదువుకుంటున్న హిందూ సాంప్రదాయం పాటించే విద్యార్థులు బొట్టు లేక విభూది పెట్టుకొని వెళ్ళితే స్కూల్ ప్రిన్సిపాల్ నుదుట ఉన్న బొట్టు, విభూది ని బలవంతంగా తుడిచి వేస్తూ హిందూ దేవుళ్ళ గురించి చులకన గా మాట్లాడుతున్నారని తెలిపారు. హిందూ మతానికి చెందిన విద్యార్థులతో బలవంతగా రోజు ఉదయం, సాయంత్రం క్రైస్తవ మతానికి చెందిన ప్రార్ధన చేయిస్తుందని, వేలల్లో స్కూల్ ఫీజ్ లు తీసుకోని విద్య చెప్పే రెజీనా స్కూల్ యాజమాన్యం ఒక వర్గంకు చెందిన విద్యార్థులను మతమార్పిడి చెయ్యడానికి చూస్తున్నారని అన్నారు. ఈ విషయం పై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి ధరావత్ నరేష్, గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్, కిషన్ మోర్చ మండల అధ్యక్షుడు దాసరి రమేష్, నవీన్ రెడ్డి, శ్రీధర్, శ్రీను, సత్యం, రవి పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు

*భద్రాచలం, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి*



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవమూర్తులకు శనివారం అర్చకులు స్వర్ణ తులసి పూజలు జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

# హిందూ దేవాలయాలపై దాడులకు పాల్పడే వారి పట్ల చర్యలు తీసుకోవాలి





**–జిల్లా కలెక్టరేట్ ఎదుట విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా**

*పాల్వంచ, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి:*

హిందూ దేవాలయాలపై దాడులకు పాల్పడే వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవాలని అర్చక పురోహితులు సురేశ్ కుమార్ అన్నారు. శనివారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం సరికాదన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మతోన్మాద జీహాదీ ఉగ్రమూకలు గత నెల రోజులుగా అనేక హిందూ దేవాలయాలపై దాడులు చేయడం జరిగిందనీ అయినా ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం ఒక వర్గానికి మద్దతుగా నిలవడమేనని అన్నారు. దేవాలయాలపై దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి గంగాధరి సీత మాట్లాడుతూ.. కావాలనే విదేశీ తీవ్రవాద శక్తుల ప్రోత్సాహంతో మతోన్మాద శక్తులు హిందూ దేవాలయాలపై దాడులకు తెగబడుతున్నాయన్నారు. ఇలాంటి వారిని తక్షణమే కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చిలుకూరి నాగేశ్వర రావు, జిల్లా ఉపాధ్యక్షులు దారా రమేష్, జిల్లా సంఘటన కార్యదర్శి చిట్టెంశెట్టి లక్ష్మయ్య, జిల్లా సహ కార్యదర్శి భూక్యా రమేష్, జిల్లా బజరంగ్దళ్ సంయోజక్ మెరుగు చింటేశ్వర్, జిల్లా బజరంగ్దళ్ సాప్తాహిక్ ప్రముఖ్ శ్రీరామోజు మధుసూదన చారీ, జిల్లా ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ వింజమూరి మురళీ కృష్ణ, జిల్లా ధర్మప్రసార్ ప్రముఖ్ రాయల చందర్ రావు, జిల్లా విశేష సంపర్క్ ప్రముఖ్ అజయ్ కుమార్ నాయుడు, జిల్లా సామాజిక సమరసతా ప్రముఖ్ గొడ్ల రాజయ్య, భాజపా జిల్లా అధికార ప్రతినిధి భేమల్ జైన్ కుమార్, పాల్వంచ ప్రఖండ అధ్యక్షులు గుగులోత్ లింబా నాయక్, బజరంగ్దళ్ పాల్వంచ సంయోజక్ రామగిరి ప్రసాద్, పాల్వంచ ప్రఖండ మాతృశక్తి సంయోజిక మందా వెంకటరమణ, కొత్తగూడెం నగర బజరంగ్దళ్ సంయోజక్ కిరణ్, కొత్తగూడెం నగర సత్సంగ ప్రముఖ్ అత్తులూరి రాము, చుంచుపల్లి మందిర అర్చక పురోహిత్ ప్రముఖ్ కటకం భాస్కర శర్మ, చుంచుపల్లి బజరంగ్దళ్ సంయోజక్ సిరా మహేష్, చుంచుపల్లి బజరంగ్దళ్ కార్యకర్తలు రెశ్వంత్, రితీష్, భద్రాచలం ప్రఖండ విశేష సంపర్క్ ప్రముఖ్ రాఘవ, కొత్తగూడెం, చుంచుపల్లి, చంద్రుగొండ, ములకలపల్లి, పాల్వంచ, బూర్గంపాడు, భద్రాచలం ప్రఖండల నుండి విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, మాతృశక్తి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ పై దాడిని ఖండిస్తూ సిఐ, ఎస్ ఐ లకు వినతిపత్రం





*టేకులపల్లి, అక్టోబర్19, ప్రజాజ్యోతి:*

ఇల్లందులో జర్నలిస్ట్ నీట్టసుదర్శన్ పై దుండగులు చేసిన దాడిని ఖండిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్, ఎస్ ఐ పోగుల సురేష్ కు టేకులపల్లి ప్రెస్ క్లబ్ తరుపున వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుర్రం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బానోత్ దస్రు, ఉపాధ్యక్షులు పాషా, కోశాధికారి గంగారపు శేషయ్య, శ్రావణ్, శ్రీనివాస్ రావు, రాధాకృష్ణ, గోపి, పాపారావు, సూర్య, కృష్ణ, రాము, సందీప్, నరేష్, ప్రశాంత్, వినోద్, జయంత్, రామచందర్ పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు కు ఘనంగా సన్మానం



*భద్రాచలం, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి:*

భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మీసాల వెంకటేశ్వర్లు ఇటీవల పదోన్నతి పై వికారా బాద్ కు సీనియర్ సివిల్ జడ్జి గా బదిలీ అయిన సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం ఆధ్వర్యంలో శనివారం కోర్టు ప్రాంగణంలో వీడ్కోలు సభ నిర్వహించారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కోట దేవదానం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షులు కోట దేవదానం మాట్లాడుతూ లీగల్ లిట్రసి ప్రోగ్రాం ద్వారా ఎంతో మందికి చట్టాల పై అవగాహన కల్పించారని .లోక్ అదాలత్ లో వందల సంఖ్యల కేసులు పరిష్కరించారని అన్నారు. జూనియర్ న్యాయవాదులను ఎంతగానో ప్రోత్సహించి కేసులను ఎలా వాదించాలో మేలుకవులను తెలిపారు. అనంతరం మేజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలం లో మెజిస్ట్రేట్ గా విధులు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. బార్ అసోసియేషన్ న్యాయవాదులు మేజిస్ట్రేట్ వీడ్కోలు సభను సంబరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది పి .కృష్ణమాచారి, న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి కథనానికి స్పందన

**మరుగు దొడ్ల స్థలం పరిశీలన**

**విలెజ్ హాబ్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం స్థలం పరిశీలించిన: ఎంపీడీవో**





*టేకులపల్లి, అక్టోబర్19, ప్రజాజ్యోతి:*

గత కొన్నిరోజుల క్రితం మరుగుదొడ్లు లేక ప్రజల అవస్థలు అని ప్రజాజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. టేకులపల్లి మండల కేంద్రంలోని కోదండ రామాలయం సంత ప్రాంగణం నందు ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం, విలెజ్ హాబ్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికై టేకులపల్లి మండల ప్రజా పరిషత్ అధికారి రవీందర్ రావు ఎట్టకేలకు స్థలాన్ని పరిశీలించారు. రవీందర్ రావు మాట్లాడుతూ ప్రధానంగా మహిళలు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నందున ప్రజా మరుగుదొడ్లు నిర్మించడానికి అధికారులు నిర్ణయించి స్థలాన్ని పరిశీలించారు. అలాగే గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందడానికి విలెజ్ హాబ్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి కార్యదర్శి ఉప్పుదీప్తి, స్థానిక కాంగ్రెస్ నాయకుడు బోడ మంగీలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి పౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివాసి పేదలకు బెడ్ షీట్స్, దుస్తులు పంపిణీ





*పాల్వంచ, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి:*

మండల పరిధి దంతెలబోర పంచాయతీ పరిధిలోని ఎర్రబోరు గ్రామంలో నివసిస్తున్న ఆదివాసి పేద గిరిజన కుటుంబాలకు శనివారం స్త్రీ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు, పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్ లు, మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్త్రీ శక్తి ఫౌండేషన్ సభ్యులు అనిత మాట్లాడుతూ..ఎర్రబోరు గ్రామంలో ఆదివాసీ పేదలకు స్త్రీ శక్తి ఫౌండేషన్ ద్వారా దుప్పట్లు మహిళలకు దుస్తులు, పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్స్ పంచడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శక్తి ఫౌండేషన్ సభ్యులు అనిత, ఉమా, ప్రియా, పావని, నర్సింహారాజు (బాబీ), సిపిఐ ఎంఎల్–మాస్ లైన్ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, అంగన్వాడీ టీచర్ పద్మ, గ్రామ పెద్దలు సురేష్, విరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అట్లతద్దె...!! ఏమయ్యోయాయండీ...

ఈ ఉప్పులగుప్ప ఆటలు..
ఆనాటి పాటలు..
ఆ సాంప్రదాయిక పద్ధతులు??
అట్లతద్ది అంటే ఓ రేంజ్ లో ఉండేది..






**టేకులపల్లి, అక్టోబర్ 19,ప్రజాజ్యోతి:** ఈ పండగ గ్రామాలలో ఆడబిడ్డలు వివిధ సాంప్రదాయాల్లో ఒకటిగా హిందూ సాంప్రదాయంలో ఆనవైతిగా నడుస్తున్న అట్లతద్ది పండగ ఈపండగ ఉయ్యాల లేదు..ఊగే అమ్మాయి లేదు..తెల్లవారుజామున గోంగూర పచ్చడి ,వెన్నపూస ముద్దలు కలిపి నోట్లో పెట్టే అమ్మ ముందే వెళ్ళిపోయింది..ఇక అట్లు, తిమ్మనం..వాయినాలు, తద్దులు...ఎందుకో అటకెక్కాయి..హోటల్లో దోశలతో , వాడిచ్చే పాచి చెట్నీతో...గతాల్ని ,ఎండిన గొంతుకల్ని సవరించుకొంటూ...లొట్టలేసుకుంటున్నాం..పబ్జీలు..ప్రక్కింటోళ్ళను మింగేస్తే ఆండ్రాయిడ్ లు..అందరిని ముంచేసింది..అన్నీ మింగేశాయ్..శాంతం సమిధగా మారింది...ఊహల్లోనే ఉయ్యల ఊగుతూ..మనసులోనే అమ్మను , చిన్ననాటి మా "చిడిపి" లోని చిలిపి జ్ఞాపకాల్ని..తలుచుకుంటూ గ్రామాలలో ఈ పండగ జరుపుకునే మహిళలందరికీ ఊహల అట్లతద్ది శుభాకాంక్షలు తెలుపుకుంటూ మహిళలు ఒకరి చేతికి ఒకరికి గోరింటాకుతో తయారు చేసిన గోరు మైదాకును చేతులకు పేరంటాల అందరికీ పెడతారు. ఎర్రగా పండడం వల్ల మహిళలు చాలా సంతోషపడతారు. మధ్యరాత్రివరకు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## పిడుగు పాటుకు దుక్కి దున్నేటి ఎద్దు మృతి



**టేకులపల్లి, అక్టోబర్19, ప్రజాజ్యోతి:** పిడుగుపాటుకు దుక్కిటేద్దుమృతి చెందిన సంఘటన మండలంలోని స్టేషన్ తడికలపూడిలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం టేకులపల్లి మండలం తావుర్యతండా గ్రామ పంచాయితీ పరిధి స్టేషన్ తడికలపూడి గ్రామానికి చెందిన దరంసోత్ సిరీలు అనే రైతు మిర్చి తోటలో అరక కట్టి సాయంత్రం చెట్టు కింద దుక్కిటెద్దులను కట్టేసి మేపుతున్నాడు.ఆ సమయంలో ఒక్క సారిగా వర్షం వచ్చింది. ఎద్దు సమీపాన పిడుగు పడటంతో ఆక్కడికక్కడే ఎద్దు మృతి చెందింది. మరొక ఎద్దు మరియు రైతు సిరీలు కొంచం దూరంగా ఉన్నారు.కావున వారికి అపాయం తప్పిందిఅని స్థానికులు తెలిపారు.

## పెద్దిపల్లి గోదావరి పడవ రేవు పాట వేలం



**చర్ల, అక్టోబర్ 19, ప్రజా జ్యోతి:** చర్ల మండల కేంద్రం పెద్దపెల్లి గ్రామపంచాయతీలో శనివారం నాడు గోదావరి పడవ రేవు పాట వేలం నిర్వహించారు. వేలం పాటలో వాగే ఖాదర్ బాబు, సకినం సతీష్, కని తి శ్రీనివాసరావు పాల్గొన్నారు. పోటా పోటీగా నడిచిన ఈ వేలం పాట పెద్దిపల్లి గ్రామానికి చెందిన కనితి శ్రీనివాసరావు 6,80,000 /–ఆరు లక్షల ఎనభై వేల రూపాయలకు పడవ రేవు పాటను దక్కించుకున్నారు. ఈ పడవ రేవు పాట మార్చి 31 తారీకు వరకు కొనసాగుతుందని స్థానిక ఎంపీడీవో ఈదయ్య తెలిపారు. కార్యక్రమంలో చర్ల మండలం తహశీల్దార్ శ్రీనివాస్, , ఎమ్ .పి .ఓ షేక్ వల్లి హజరత్, సెక్రటరీ సామ్రాజ్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు హైకోర్టు తీర్పును అమలు చేయాలి

★ టేకులపల్లి జేఏసీ నాయకులు డిమాండ్.

**టేకులపల్లి, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి :** కోయగూడెం ఫిట్ 3 భూ నిర్వాసితులకు హైకోర్టు ఇచ్చిన తీర్పును సింగరేణి యాజమాన్యం అమలు చేయాలని టేకులపల్లి రాజకీయ కార్మిక ప్రజా సంఘాల జేఏసీ నాయకులు లక్కినేని సురేందర్ రావు, కల్తీ వెంకటేశ్వర్లు,భూక్య దల్ సింగ్, ధర్మపురి వీర బ్రహ్మాచారి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం టేకులపల్లి లో జరిగిన జెఏసి సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివాసి బంజారా ఇతర నిరు పేద కుటుంబాలకు చెందిన భూమిని సింగరేణి యాజమాన్యం స్వాధీనం చేసుకుని వారికి ఎలాంటి నష్టపరహారం ఇవ్వకుండా కోట్లాది రూపాయలను లాభం పొందుతున్నదని వారు ఆరోపించారు .కష్టజీవులైన ఆదివాసీలకు హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం తక్షణమే సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని లేని ఎడల టేకులపల్లి జేఏసీ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు సింగరేణి యాజమాన్యానికి తెలియజేశారు. దశల వారి గా జరిగే ఆందోళన కార్యక్రమంలో భూ నిర్వాసితులు, ప్రజలు వివిధ రాజకీయ పార్టీలు కార్మిక సంఘాలు ఐక్యంగా కలిసిరావాలని కలిసి వచ్చే వారితో విస్తృత స్థాయి జేఏసీగా ఏర్పడి ఉద్యమించాల్సిన అవసరం ఉందని అలా ఐక్యంగా ఉద్యమిస్తేనే భూ నిర్వాసితులకు న్యాయం జరుగుతుందని వారుతెలిపారు. లేని యెడల హైకోర్టు తీర్పును సింగరేణి యాజమాన్యం తుంగలో తొక్కుతుందని వారు ఆరోపించారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు నాయకులు డి. ప్రసాద్, జరుపల సుందర్, ఏఐకేఎంఎస్ నాయకులు గుగులోతు రామచందర్, బిఆర్ఎస్ నాయకులు చీమల సత్యనారాయణ, ఊకా, బొమ్మెర్లవర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీల ఎన్నిక పారదర్శకంగా నిర్వహించాలి

సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్




**ములకలపల్లి, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి:** ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీల ఎంపిక రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామసభల ద్వారా పారిదర్శకంగా ఎంపిక చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ మండల కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార పార్టీ నాయకుల జోక్యంతో ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీల ఎంపిక జరుగుతుందని ఆరోపించారు. గ్రామ ప్రజలకు కనీసం సమాచారం అందించకుండా అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో కమిటీలు ఎంపిక చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయన్నారు. రాజకీయ పార్టీల జోక్యం లేకుండా గ్రామ కమిటిల ఎంపిక చేసి, అర్హులైన అందరికి ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గౌరీ నాగేశ్వరరావు, పూకంటి రవికుమార్, నిమ్మల మధు, గోపగాని లక్ష్మీ నరసయ్య, బైరు ప్రసాద్, రైతు సంఘం నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచ్ ను దారుణంగా హత్య చేసిన మావోయిస్టులు



**చర్ల, అక్టోబర్ 19, ప్రజా జ్యోతి:** చతిస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఊసూరు మండలంలో, ఊసూరు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న తిరుపతి బండారి తండ్రి పేరు ఖర్ర బండారి, వయసు 35 సంవత్సరాలు, అనే వ్యక్తిని పోలీసులకు కొరియర్ గా వ్యవహరిస్తున్నాడని నెపంతో మావోయిస్టులు దారుణంగా హత్య చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీన చేసుకొని ఘటనపై విచారణ చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకం



**చర్ల, అక్టోబర్19, ప్రజా జ్యోతి:** విద్యాభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కీలకమైన పాత్రని మండల విద్యాధికారి పి.వి .రమణ తెలిపారు. మండల పరిధిలో తేగడ జెడ్ .పి. ఎస్ .ఎస్, కలివేరు గ్రామంలో ఎంపీపీఎస్ స్కూల్లో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నదని, విద్యార్థుల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యం పై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఇంటి వద్ద విద్యార్థులకు చదువుకునే వాతావరణం కల్పించాలని ,ప్రతి ఒక్క విద్యార్థిని ,విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యే విధంగా తల్లిదండ్రులు చూడాలని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించే విధంగా, సకాలంలో సిలబస్ పూర్తి చేసి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. మండలంలో ఉన్న గుంపెనగూడెం, సత్యనారాయణపురం పాఠశాలలను సందర్శించి, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, అంకితభావంతో పనిచేసి, విద్యార్థుల ఉన్నతకి దోహదపడాలని ఎంఈఓ పేర్కొన్నారు.

## వలస ఆదివాసులకు మౌలిక సదుపాయాలు కల్పించండి

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**చర్ల, అక్టోబర్ 19, ప్రజా జ్యోతి:** చర్ల మండలం, రాజయ్య నగర్ గ్రామంలో మూల ఆదివాసి గిరిజన సంఘం కమిటీ సమావేశం మో డెం రామయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి మూల ఆదివాసి గిరిజన సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షులు రేగా ఆంద్రయ్య హాజరై మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మూల ఆదివాసులను వలస ఆదివాసులు అని, ఎస్టి లు కాదంటూ అవమానించిందని , అంతటితో ఆగకుండా కులం ధ్రువీకరణ పత్రాన్ని రద్దు చేసింది. కొత్త సర్టిఫికెట్లు ఇవ్వకుండా అడ్డుకున్నది . పోడు భూమి కమిటీలలో వలస ఆదివాసులకు చోటు కల్పించలేదు. మూల ఆదివాసి బ్రతుకులతో చెలగాటం ఆడిందని అన్నారు. ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన వెంటనే మూలాదివాసులకు పోడుభూమి పట్టాలిస్తామని, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని, రోడ్డు సౌకర్యం కల్పిస్తామని, వలస ఆదివాసి గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా ప్రకటిస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. లేనియెడల మూల ఆదివాసులను ఐక్యం చేసి సమస్య పరిష్కారం అయ్యేదాక ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు. మూల ఆదివాసి బిడ్డల భవిష్యత్తుతో ఆడుకుంటే సహించేది లేదని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు కుల, ఆదాయ సర్టిఫికెట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మూల ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు కన్నయ్య, ఉపాధ్యక్షులు బాబురావు, మండల కమిటీ సభ్యులు గణపతి, పిడగయ్య, నరసింహారావు, రమేష్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.